

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

# అపురూప సందర్శనం

గిడుగు రాజేశ్వరరావు

నేను డెహ్రాడూన్‌లో ఉన్న డిఫెన్స్ లాబ్స్‌కి వచ్చి నాలుగేళ్ళు కావస్తోంది. ఏమీ తోచని తీరిక సమయంలో సహస్ర ధారకు పోయి అక్కడి ప్రకృతి సౌందర్యం చూస్తూ గడపడం ఒక వేడుగ్గా మారింది. పచ్చని కొండల మీంచి నిరంతరం జాలువారే–ఏ మానవ హస్తం సోకని–స్వచ్ఛమైన నీటి ధార ఆ నున్నటి రాళ్ళ మధ్య క్షణ కాలం ఉండి కిందికి పొర్లిపోవడం వల్ల పిల్లలూ పెద్దలూ నిస్సంకోచంగా స్నానాలు చేస్తూ వుంటారు. సహజంగానే ఏర్పడ్డ అక్కడి స్నాన ఘట్టాన్ని లోతు లేకుండా, మునిగి కొట్టుకు పోయే భయం లేకుండా మలచడం వల్ల చిన్న చిన్న పిల్లలు కూడా నిర్భయంగా చేప పిల్లల్లా ఆడుకుంటూ ఉంటారు. వివిధ ప్రాంతాల వాళ్ళు చేరి అనేక భాషలు మాట్లాడుతూ చేసే సందడీ, ఆ కలయికా నన్ను ముగ్ధుణ్ణి చేస్తూ వుంటుంది.

అలా వెళ్ళి నేనొక సాయంత్రం తిరిగి వస్తున్నప్పుడు నా కాలికి చుట్టుకున్నాడు. వెంకట్రావు. టిబెట్లను అమ్మే విదేశీ వస్తువుల్ని ఆశగా చూస్తూ బేరం చేస్తూ అంగడిలో కనబడ్డాడు. ఇద్దరం – ఒకరి క్షేమ సమాచారం ఇంకొకళ్ళం– ప్రశ్నలు వేసి తెలుసుకున్నాక "నాతో రావూ?" అని బేలగా అడిగాడు."పిల్లిని చంక పెట్టుకుని పెళ్ళికెళ్ళినట్టు నన్ను తీసుకుని కేదారనాథ్ యాత్ర చేస్తావా ?" ఎదురు ప్రశ్న వేశాను.

"ఈ పాటికి నీకీ ప్రాంత మంతా కొట్టిన పిండి. అనుకోకుండా ఇద్దరం కలిశాం. రెండు రోజులు నాకోసం శలవు పెట్టలేవూ ? ఎవరి విశ్వాసాలు వాళ్ళవి." అనునయించాడు. వెంకట్రావు. గఢ్‌వాల్ ప్రాంతం తిరిగిన వాణ్ణే కానీ ఏ కారణంగానో కేదారనాథ్ ఎన్నడూ వెళ్ళడం తటస్థించలేదు. వాడి అభ్యర్థనకు కరిగి పోయాను.

ఆంధ్రా యూనివర్శిటీలో చదువు పూర్తి చేశాక ఎవరి దారి వారిదైపోయింది. తర్వాత ఏదో రైలు ప్లాట్ ఫామ్ మీద వాడినీ వాడి భార్యనూ రెండు మూడు సార్లు చూడ్డం మాట్లాడుకోడం జరిగింది.

"కేదార్‌నాథ్ యాత్రీకులు సాధారణంగా హరిద్వార్‌లో మకాం పెపతారు. ఇలా ఎలా వచ్చావ్ ?" అడిగాను.

"హరిద్వార్ అయినా డెహ్రాడూన్ అయినా పెద్ద తేడా ఏమీ లేదని ఇక్కడ నుంచి కూడా టూరిస్టు బస్సులుంటాయనీ. నాతోపాటూ రైల్లో ప్రయాణం చేస్తున్న పెద్ద మనిషి చెప్పాడు. బస్సులు బయలు దేరే వేళ డెహ్రాడూన్ పోయే బస్సు సరిగ్గా నా ఎదరగనే వచ్చి పిలిచినట్టు నిలబడింది. ఇలా వచ్చాను" అన్నాడు.

'నీ శ్రీమతిని తేలేదేం ?' నా ప్రశ్న.

"కాళ్ళు నొప్పులు. ఇప్పటి దాకా తిరిగింది చాలు. ఇక నేరాలేను. మీరే పొండి అనేసింది." తడబడకుండా సమాధానం ఇచ్చాడు. ఆ విరక్తికి కారణం ఊహించగలిగాను. వెంకట్రావు చదువుకునే రోజుల్లో సన్నగా రివటలా ఉండేవాడు. మరి ఈ స్థూలకాయం ఎలా వచ్చేసిందో, అన్నీ ఉన్నా సంతాన యోగం లేదు. ఆ చింత వాడి మొహంలోనూ, అసంతృప్తి వాడి భార్య మాటల్లోనూ నాకు ఇది వరకే స్ఫురించింది. ఈ రోజుల్లో అదొక పెద్ద సమస్య కాదురా.

ఏ పసిపిల్లనో పిల్లాడినో తెచ్చి ప్రేమగా పెంచుకో. లేదా స్పెషలిస్టుని సంప్రదించు– అని సూచాయగా నా అభిప్రాయం. ఇది వరలో అందించాను. కానీ ఎందుకు తాత్సారం చేసి నీళ్ళు నములుతున్నారో అర్థం కాలేదు. "ఎరువు సంతానం తెచ్చుకుని పెంచి నావాళ్ళేనని సర్దుకుపోవడం సులభంగా కాదురా..." అన్నాడు. ఇక నేనా విషయం పట్టించుకోలేదు.

గౌరీ కుండ్ దాకా సాగిన డీలక్స్ టూరిస్టు బస్సులో వెంకట్రావు ఆనందించినది బహు తక్కువ. కడుపు తిప్పిందని వాంతులు చేసుకుని నీరసంగా మొహం వాల్చాడు. అదిగో లక్ష్మణ జూలా అంటూ ఊగే వంతెనని కిటికీలోంచి చూపించాను. నిరాసక్తంగా చూశాడు. దేవ ప్రయాగలో కొంత సేపు బస్సు నిలిపినపుడు భగీరథీ అలకానందలు కలిసి పరవళ్ళు తొక్కుతూ ముందుకు సాగిన దృశ్యం చూపించాను. గుప్త కాశీలోని మెడికల్ షాపులో మాత్రలు కొని ఇచ్చి మంచినీళ్ళు త్రాగించాను.

సాయంత్రం ఆరు గంటల వేళ సన్నగా చినుకులు పడుతూవుంటే గౌరీ కుండ్ చేరుకున్నాం. డోలీలు కావాలా ? అని కొందరూ, పూజలు చేయిస్తారా? అని కొందరూ, గుర్రాలు కావాలా ? అని కొందరూ, గదులు చూపిస్తాం అని మరి కొందరూ ఈగల్లా మీద వాలుతూవుండే వాళ్ళ బారి నుండి తప్పించుకుని ఎత్తుగా ఉన్న ఇరుకైన మార్గం మీద నుంచి సాగిపోయాం. ఎత్తుకెక్కడం వల్ల వచ్చిన ఆయాసంతో వెనుక పడుతూ వున్న వెంకట్రావు పరిస్థితి అర్థం చేసుకున్నాను. ముందు కాసింత వేడిగా తేనీరు త్రాగిన తర్వాత రాత్రి విశ్రమించడానికి అనువైన గదిని తీసుకున్నాం. నేనొక్కడినే అయితే పద్నాలుగు కిలోమీటర్లు కాలినడకనే వెళ్ళడానికి ఇష్టపడేవాణ్ణి. ఏం చేయ్యాలా అని ఆలోచిస్తూ వుంటే నిద్రలోకి జారుకున్న రావు చిన్నగా గుర్రు పెడుతున్నాడు. నలుగురు మోసే డోలీకి అద్దె రానూపోనూ ఎక్కువగానే అడుగుతున్నారు. పిట్టూ అనే పేము బుట్టలో కూర్చో బెట్టి ఒక్కడిచే మోయించాలనుకుంటే మనవాడిది స్థూలకాయం. గది అద్దె కిచ్చిన ఊలో సంప్రదించి మరునాటి ఉదయమే బయలు దేరడానికి రెండు పోనీలు మాట్లాడుకున్నాను.

ఉదయాన్నే స్నాన పానాలు పూర్తి చేసుకుని ఇంకో అర్థ ఫర్లాంగు ఎత్తు ఎక్కేసరికి అక్కడ ఒక పెద్ద సంతలాగ కనుపించింది. ఎడ్మిషన్లు ప్రారంభమైన రోజున బడుల్లో ఉన్నంత హడావిడి ఉంది. అక్కడ. "ఇదేమిటి ఈ గుర్రాలు ఇంత పొట్టిగా వున్నాయి" అక్కడ వెంకట్రావు.

"ఎదుటి వారి పిల్లల్ని మన పిల్లలుగా భావించ లేమా?"

● మానవ సంబంధాల్లో అనూహ్యమైన తియ్యదనం
ఉండడం సాధ్యమేనా?




ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

అవి పోనీలు. ఇప్పుడు నిన్నూ నన్నూ అవే మోసుకుని కేదారనాథ్ వెళ్తాయి అన్నాను. ఇష్టంలేని పిల్లల్ని తెమిల్చి స్కూలుకు సిద్ధం చేస్తే మొరాయించినట్టు ఆ పోనీలు చుట్టూ మూగిన జనాల ఒత్తిడికి తట్టుకోలేకనో ఏమో విపరీతంగా పేడను విసర్జించి ఆ స్థలమంతా రొచ్చుగా చేసి పెట్టాయి. జారి పడిపోకుండా మేం చూసి చూసి అడుగు వేసుకుంటూ మాకు కేటాయించిన రెండు పోనీల మీద కూర్చున్నాం. వెంకట్రావుని పోనీ మీద కూర్చోబెట్టి రికాబులో వాడి పాదాలను ఉంచే సరికి మాతల ప్రాణం తోక్కి వచ్చింది. చిన్న తనంలో కనీసం కొయ్య గుర్రాన్నయినా ఎక్కినట్టు లేదు వాడు.

నా గుర్రాన్ని ముందుంచి వెనక మావాడి గుర్రాన్ని ఉంచితే వాడు ధైర్యంగా ఉంటాడు – అని నేను సూచించగానే గుర్రాలు తోలే వాళ్ళిద్దరూ పక్కున నవ్వారు. "మీరు ముందుంటే అతన్ని మీరెలా చూస్తారు. అతని వెనకనే మీరు ఉంటే మీరేదైనా మాట్లాడవచ్చు. హెచ్చరిక చెయ్యవచ్చు. ఇంతకీ మేం వెంట వస్తాం కదా. మీ స్నేహితుడికేమీ భయం లేదు" అని ఆ అశ్వ చోదకులిద్దరూ గట్టిగా బరోసా ఇచ్చారు. అలా మా గుర్రాల మీద మేము సాగుతూ ఆ ప్రస్థానంలో – ఆ యాత్రికుల ప్రవాహంలో కలసి పోయాము.



బాట అంత సుగమంగా లేదు. అడపా తడపా పడుతున్న వానల మూలంగా పాడైంది. రాళ్ళతో బిగించిన బాట గొగ్గి పళ్ళ వరుసలా ఉండి, మధ్య మధ్య ఖాళీలు, కంతలు ఏర్పడ్డాయి. వాటిని చూసుకుంటూ సహనంతో అడుగులు వేసుకుపోతూ వున్న గుర్రాలు వాటిని నమ్ముకున్న మానవ శరీరాన్ని ఎత్తుకి తీసుకు పోతున్నాయి. దేశంలోని భాషలన్నీ నా చెవిని పడుతున్నాయి. స్థూల కాయులు డోలీల్లోనూ, శక్తి హీనులు పోనీల మీదా బలం ఓపిగా ఉన్న వాళ్ళు దృఢంగా నేల మీద చేతి కర్రను దాపు చేసుకుంటూ కాలినడకని సాగిపోతున్నారు. భార్యా భర్తలు రెండు గుర్రాల మీద పోతూ మధ్య వేరొక గుర్రం మీద ఇద్దరు పిల్లల్ని ఎక్కించుకుని తరచూ నిద్రపోవద్దని హెచ్చరికలు చేస్తూ తెలుగులో మాట్లాడుకుంటున్నారు. ఆ భాష ఇక్కడ ఎవ్వరికీ అర్థం కాదన్న ధీమాగా నేను వినగలిగేటంత స్పష్టంగా మాట్లాడుకుంటున్నారు.




"చిన్న పిల్లలు కదా. భయపడతారు. సరిగ్గా కూర్చోలేరు. వాణ్ణి మీరూ దీన్ని నేనూ మనతో పాటూ కూర్చో పెట్టుకుందాం అనుకునే ఆ వెధవ విన్నాడు కాదు. అలా వీలు పడదు పొమ్మన్నాడు." భార్య ఆవేదన వినిపిస్తోంది. భర్తకున్న లౌకిక జ్ఞానంతో బిగ్గరగా నవ్వుతున్నాడు. "అలా చేస్తే వాడికి ఇంకో గుర్రానికి అద్దె ఎలా ముడుతుంది. అవసరం మనదీ, అవకాశం, స్థానబలం వాడివి. ఆ గుర్రాల వాళ్ళు ఏం సంపాదించినా ఈ ఆరు నెలలే, ఆ తర్వాత ఈ క్షేత్రం మంచుతో కప్పుకుపోయి ప్రయాణ యోగ్యం కాదు" అని వివరిస్తున్నాడు. మత విశ్వాసాలకూ వ్యాపార ధోరణికే ముడి పడుతుంది అన్న విషయం బాగానే అర్థం చేసుకున్నట్టు ఉన్నాడతను.

ఆ పిల్లలిద్దరినీ దగ్గరగా చేర్చి గుర్రం మీద కూర్చోబెట్టి–ఇద్దర్నీ ఒక తువ్వాలుతో నడుం దగ్గర కట్టి స్థిరంగా నడుపుతున్నాడు. ప్రక్కనే ఉన్న గుర్రాల వాడు. ఆ పిల్లలేమో ఎన్నడూ నిత్య జీవితంలో చూడని వింత ప్రపంచాన్ని ఆశ్చర్యంతో, ఆనందంతో చూస్తూ నిర్భయంగా వాళ్ళలో వాళ్ళే ఏదో మాట్లాడుకుంటున్నారు.

ఒక గూర్ఖా యువకుడు పేముతో అల్లిన బుట్టలో ఒక పండు ముసలమ్మను కూర్చోబెట్టుకుని, స్కూలు పిల్లలు పుస్తకాల సంచుల్ని వీపు మీద వ్రేలాడ దీసుకుని మోస్తున్నట్టు నిదానంగా మోసుకుంటూ ముందుకు సాగుతూ వుంటే ఆమె ముకిళిత హస్తాలతో ఏదో దైవ స్మరణ చేసుకుంటూ నిరామయంగా ఆకాశ దిశగా చూస్తూ తలను వెనక్కు వాల్చి చంటి పిల్లలాగ ఆ బుట్టలో కూర్చుంది.

అడుగడుగునా ఈ ప్రయాణంలో మారిపోతున్న దృక్కోణంలోంచి కనువిందైన దృశ్యాల్ని వాతావరణాన్నీ ఆస్వాదిస్తూ వుంటే ఇక ఆ క్షణంలో నాదీ–నేనూ అన్న ఆలోచన మాయమైపోయింది.

దూరాన కొండ కోనల్ని తాకుతూ దూది పింజల్లా తేలే తెలి మబ్బుల దొంతరలూ, పచ్చని తివాచీలు పరచిన ఎత్తైన కొండ చరియలు, వాటి వెనుకనే వెండి మలామా చేసినట్టు – ఎండలో మెరిసిపడే మంచు కప్పిన శిఖరాలు, ఇంకొక ప్రక్క లోతైన లోయ, ఉరకలు వేసి పాదరసపు తీగల్లా లోయలోనికి దూకుతున్న కొండ వాగుల్ని జీర్ణించుకుని గర్వంగా గల గల నవ్వుతున్న మందాకినీ ప్రవాహం, పాములా మెలికలు తిరిగిపోతూ కనుచూపు మేరలో పరచుకున్న బాట, దాని మీద చీమల్లా బారులు తీరి తల మీద సంచులతో, చేతిలో పిల్లా పాపలతో కదలి పోయే మానవ సమూహం–నా మనసులో వింత వింత ప్రశ్నల్నీ–ఆలోచనల్నీ రేపుతున్నాయి.

విశాల విశ్వాకృతిలోని ఒక స్వల్ప భాగమైన ఈ దృశ్యాలు చూస్తూ వుంటే మన ప్రాచీనుల భావుకతను ప్రశంసించకుండా ఉండలేక పోయాను. భావా తీతమైన విశ్వాకృతిలోంచి శివుని స్వరూపాన్ని చిత్రించిన ప్రజ్ఞకు జోహారులర్పించాను. తలమీద నెలవంక, వ్యోమకేశపాశం, అందులో నుండి నిరంతరం జాలువారే గంగా జలపాతం, మెడలో పాములు, కొండ కోనల్లోని అసంఖ్యాకమైన పశు గణాలకు ఆధిపత్యం, అర్ధ నారీశ్వర తత్వం–నిజంగా నాకంటి ముందు విస్తరించిన ప్రకృతికి సంక్షిప్తమైన ప్రతీక.

ఇంత చలిలో, అప్పుడప్పుడు గోరు వెచ్చగా వచ్చే ఎండలో, ఉండీ ఉడిగీ పడే వాన జల్లులో ఈ మనుష్యులు ఇన్ని కష్టాలకోర్చి ఏం చూడాలని వెళ్తున్నారు. ఇళ్ళలోంచి తరిమి ఈ ప్రస్థానం చేయిస్తున్న దేవరు? సత్య శోధనా,జ్ఞాన తృష్ణ ఈ యాత్రకి ఊపిరి పోస్తున్నదా ?

ఊహకందని విశాల విశ్వాకృతి పట్ల తనకున్న ఆరాధనా భావాన్ని ప్రకటించుకుని తేలిక పడాలని మానవుడు ఒక సంక్షిప్తాకృతిని ప్రతీకగా కల్పించుకుంటున్నాడా ? అయితే మాత్రం అందులో దోషమేముంది ? అమూల్యమైన ధనరాసుల్ని చిన్న పలక మీద వేసి మూల్యాంకణం చెయ్యడానికి అంకెలు వాడుకోవడం లేదూ? అలాంటి ప్రతీక కల్పించుకోక ఉండలేని

మానవ స్వభావానికి మానుష ధర్మారోపణ కూడా (ఆన్త్రోపోమార్ఫిజమ్) అనివార్యమేమో ? ఇలా నా ప్రశ్నల వలయంలో పడి నేను సుడులు తిరుగుతున్న వేళ వెంకట్రావు కెవ్వుమని కేక వేశాడు.

అటు చూశాను. కొన్ని డోలీలు అడ్డుగా ఉన్న కారణంగా వెంకట్రావు ఎక్కిన గుర్రం మలుపు తిరిగే వేళ లోయ అంచు వేపుకు వచ్చేసింది.

"లోయలోకి చూడకు. ఆ ఎత్తయిన పర్వతం ఎంత బావుందో చూడు. మనం నడిపే వాహనాలు లోయల్లో పడినట్లు వార్తలు చదివివుంటావు కానీ ఏ గుర్రం లోయలో పడిపోయినట్లు ఎప్పుడైనా చదివావా ? నీరసం వచ్చి ముందుకు నడవలేక పోయినా గుర్రం దాని కాళ్ళు మడిచి నేల మీద పడుకుండి పోతుందే కానీ దాన్ని నమ్ముకున్న మనిషికి మట్టి కూడా అంట నియ్యదు." అన్నాను. ఇందాక నేను చూసిన పిల్లలిద్దరూ కాస్త దూరంగా గుర్రాల మీద ఏవో కబుర్లు చెప్పుకుంటూ సాగిపోతున్నారు ముందుకు.

ఇంతలో రాంబాడా రానే వచ్చింది. అంటే మేం వెళ్ళవలసిన పద్నాలుగు కిలో మీటర్ల ఎత్తులో సగం దూరం తరిగిపోయింది. మా ఇద్దరినీ మోసి అలసిన రెండు గుర్రాలకూ కాసింత ఆట విడుపు. జీన్లు విప్పి వాటిని విడిచిపెట్టి మమ్మల్ని ఒక నేపాలీ వాడు నడుపుతున్న తేనీటి దుకాణంలోని బెంచీల మీద కూర్చోపెట్టాడు మాతో వచ్చిన గుర్రాల అధిపతులు. అదే దుకాణంలో కాసింత ఎత్తయిన గట్టుమీద పడకలు పరచి దిండ్లు అమర్చి బలహీనులకూ అర్భకులకూ నడుం వాల్చే సదుపాయం కలిగించాడు-ఆ దుకాణదారుడు. మంచి నీళ్ళు కాసిన్ని తాగి, అప్పుడే కాల్చిన సూకా రొట్టెలు రెండు తిని తేనీరు త్రాగిన తర్వాత వెంకట్రావు నోట మాట పెగిలింది.

ఇంకా వ్యవధి ఉంది. కాస్త నడుం వాల్చి విశ్రాంతి తీసుకో-అన్నాను. వెల్లకిలా పరుపు మీద పడుకుని కళ్ళు రెండూ మూసుకున్నాడు. ఇంతలోనే పుస్తకాల సంచీని మోసుకొచ్చిన విద్యార్థిలాగ ఆ గూర్ఖాకుర్రాడు తన వీపు మీదున్న బిట్టూను (బుట్ట) క్రింద పెట్టి అందులో కూర్చున్న ముసలామెకు కాసింత విముక్తి కల్గించాడు. వాడు బలంగా వస్తాదులా ఉన్నాడు. తెల్ల గోధుమ ఛాయ. కనీ కనిపించనట్లున్న కనుబొమలు. మొహంలో ఏదో అమాయకత్వం. ప్రాయం చూస్తే గట్టిగా పాతిక నిండినట్టు లేదు. ఫ్లాస్కు లోంచి వేడిగా ఉన్న పాలో హార్లిక్స్ గ్రాసులో పోసి అందించాడు. ఆమె వేపు నిశితంగా చూశాను. వెండి పోగుల్లా మెరిసిపడే కేశ బంధం. విశాలమైన కళ్ళు. బంగారు మేనిఛాయ. నుదుటి మీద మెడ క్రిందా దగ్గిర దగ్గిరగా పడిన ముడతలు ఆమె వయసు సుమారుగా డెబ్బయి ఉండవచ్చని చెబుతున్నాయి. అంత పెద్ద వయసులో కూడా వన్నె తరగని అందం నన్ను ఆశ్చర్య పరచింది. తలవంచి ఆమె చెవిలో ఏదో వినయంగా చెప్పి ఆ కుర్రాడు ఎక్కడికో వెళ్ళాడు. ఆ అవకాశంలో ఆమెతో కాసింత మాట్లాడాలనిపించింది-నాకు.

చాలా శ్రమ పడినట్టున్నారు. మీ వయస్సు ఎంత ఉంటుంది ? - అని అడిగాను. అలా అడగడం అధిక ప్రసంగంలా ఉంచవచ్చు కానీ ఉత్కంఠను అరికట్టలేక పోయాను. ఆమె నవ్వింది. స్నేహం-అనుభవం-తాత్వికతా మిళితమైన నవ్వు అది. "నా వయసు డెబ్బయి ఒకటి! శ్రమపడందే ఏం సాధించగలం." అన్నది. ఆమె మాట్లాడే హిందీలో పంజాబీ యాస వినిపిస్తోంది.


పిల్లలెందరు ? అని అడిగాను. చిన్నగా నిట్టూర్చింది. నాకు ఏ లోటూ లేకున్నా పిల్లలు కలగలేదు. మావారూ నేనూ ఒక అనాథ బాలుణ్ణి పసి తనంలోనే తెచ్చి పెంచుకున్నాం. పెద్ద చదువులకు స్టేట్స్ వెళ్ళి అమెరికా అమ్మాయిని వివాహం చేసుకుని స్థిరపడిపోయాడు. మా వారు ఒక రైలు ప్రమాదంలో పోయారు. పెంచుకున్న వాడు ఎప్పుడైనా వచ్చి నన్ను చూసి పోతూ వుంటాడు...." ఒక్క క్షణం ఆగి గట్టిగా ఊపిరి తీసుకుంది. నెమ్మదిగా సన్నగా మాట్లాడుతున్నా వినడానికి విస్పష్టంగా ఉన్నాయి. మీరు పెంచుకుని పెద్ద చేసిన వాడు ఇక్కడే ఉండిపోతే ఒంటరితనంలో మీకు ఎంతో ఆసరాగా ఉండేవాడు అన్నాను.

"రెక్కలొచ్చిన పక్షులు ఎగిరి వాటి సంసారాలు ఏర్పరచుకోవడం సహజమే. నేను ఒంటరిని కాను." ఆ మాటలు విని ఆశ్చర్యపోయాను.

"ఒక పేద వితంతువు నా మీద ఆధార పడినా అవసరాలను కనిపెట్టుకుంటుంది. నాకేలోటూ చెయ్యదు. నాతో పాపం గౌరీ కుండ్ దాకా వచ్చేక దానికి జ్వరం వచ్చింది. మందు ఇప్పించి అద్దెకు తీసుకున్నగదిలో తగిన సదుపాయం ఏర్పాటు చేసి వచ్చాను. ఆ అమ్మాయే నాకు ధైర్యం చెప్పి ఇలా


కాంప్లిమెంటరీ మెడిసిన్ ద్వారా

## ఎయిడ్స్ నుండి విముక్తి!



ఎ. ఆర్. నర్సయ్య

నా పేరు ఎ.ఆర్. నర్సయ్య. మార్చి నెల 1996వ సంవత్సరంలో నాకు నడుమునొప్పి, కీళ్ల నొప్పులతో జ్వరము వస్తే పలు వైద్యనిపుణులను కలిసి వైద్యం చేయించుకున్నా ఫలితం కానరాలేదు. జబ్బు ముదిరి పడక నుండి కదిలే పరిస్థితి లేకుండెను. మే నెలలో డా. చంద్రశేఖర్‌గారికి చూపిస్తే రక్తపరీక్ష చేయించి హెచ్.ఐ.వి. పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లో పరీక్ష చేయిస్తే వారు కూడా ఎయిడ్స్ జబ్బు వుందని తెలిపి దీనికి వైద్యం లేదని ఇంటికి పంపించారు.

మంచిర్యాలలోని డా. సుభాష్‌చందర్‌గారు కొన్ని ఎయిడ్స్ కేసులు నయం చేశారు. నీవు కూడా వెళ్లి కలవమని డా. చంద్రశేఖర్‌గారు తెలిపితే వారి సలహా ప్రకారం నేను జూన్ మొదటివారంలో డా. సుభాష్‌చందర్‌గారి వద్ద చికిత్స పొందడం ప్రారంభించాను. వారి మందులు వాడడం మొదలుపెట్టిన రెండవ రోజునే జ్వరము తగ్గి రెండు వారాల్లో కీళ్లనొప్పులు చాలామట్టుకు నయమైనవి.

తేదీ 23-06-96 నాడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మంచిర్యాల బ్రాంచ్‌వారి ప్రత్యేక సమావేశంలో డా. సుభాష్‌చందర్‌గారు డాక్టర్లందరికీ నన్ను పరిచయం చేసి నాకు వున్న ఎయిడ్స్ జబ్బును నయంచేసిన చికిత్సా విధానాన్ని వివరించారు. సమావేశానికి విచ్చేసిన డాక్టర్లందరూ డా. సుభాష్‌చందర్‌గారి కృషిని గుర్తించి అభినందించారు.

ఆసియా ఖండంలో ప్రఖ్యాతిగాంచిన ముంబాయిలోని స్పెషాలిటీ ర్యాన్‌బాక్సీ లిమిటెడ్ లేబొరేటరీవారు పాలిమెరైజ్ చెయిన్ రియాక్షన్ అనబడే పరీక్షద్వారా నా రక్తాన్ని పరీక్షించి నా యొక్క రక్తము నుండి హెచ్.ఐ.వి. వైరస్ పూర్తిగా తొలగిపోయినట్లు 20-02-97న వెలువడిన వారియొక్క పి.సి.ఆర్. రిపోర్ట్ యాక్సెషన్ నెంబరు 70200330 ద్వారా తెలిపినారు. ఒక ఎయిడ్స్ రోగి నుండి హెచ్.ఐ.వి. వైరస్ పూర్తిగా తొలగిపోయినట్లు శాస్త్రీయంగా ఋజువుకావడం బహుశా ఇదే ప్రథమం అని డాక్టరుగారు అన్నారు.

ఈ భయంకరమైన ఎయిడ్స్ జబ్బు వుందని బహిరంగంగా చెప్పుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. కానీ ఈ విషయాన్ని బయట ప్రపంచానికి తెలియజేయడం వలన నాలాంటి బాధితులెందరో ఈ సదవకాశాన్ని వినియోగించుకుని పూర్తి ఆరోగ్యాన్ని పొందగలరనే ఆకాంక్షతో ఈ జబ్బు నయం అయిన వివరాలు తెలియజేస్తున్నాను. పలు సీరియస్ రోగులు సైతం వారి చికిత్సవలన స్వస్థత పొందడం నేను గమనిస్తున్నాను.

ఇట్లు

**ఎ. ఆర్. నర్సయ్య**

కేరాఫ్ వీరాంజనేయ మెడికల్ స్టోర్స్, అంబేద్కర్ చౌక్,
మంచిర్యాల-504 208, ఆదిలాబాద్ జిల్లా

నేను చికిత్స పొందిన ఆస్పత్రి చిరునామా: ఫోన్ నెం: (08736) 52366

**డా. జి. సుభాష్‌చందర్**

జ్యోతి నర్సింగ్ హోం, మంచిర్యాల-504 208
ఆదిలాబాద్ జిల్లా




పంపించింది. నేను రాలేక పోయేదాన్నే కానీ ఈ కుర్రాడు ఎంతో బరోసా ఇచ్చి– దైవ దర్శనం చేయించి తిరిగి తెస్తానని పదే పదే అంటూ వుంటే సరే అన్నాను. వాడి అభ్యర్ధన కాదనలేక పోయాను. ఈ యాత్ర పూర్తి చెయ్యాలన్న కోరిక తప్ప నాకింక ఏ కోరికా మిగలిపోలేదు..." తన రెండు చేతులతో మోకాళ్ళను నిమురు కుంటూ చెప్పి – నా గురించి ఎన్నో అడిగి తెలుసుకుంది.

ఆలశ్యం అయితే దైవ దర్శనం వేళ మించి పోతుందనీ – రాత్రికి చలిలో అక్కడే ఉండి మరునాడు తిరుగు ప్రయాణం కావలసి వస్తుందనీ ఆ యువకుడు వచ్చి చెప్పి – ముసలామెను తెమిల్చి – ఆ బుట్టలో చంటి పిల్లలకు పొత్తిళ్ళు పరచినట్లు మెత్తని దుప్పటినీ వేసిన తర్వాత కూర్చోబెట్టి కేదారనాధ్ దిశగా ప్రయాణం సాగించాడు.

వెంకట్రావు లేచి కళ్ళు నులుముకుని మౌనంగా కూర్చున్నాడు. మా గుర్రాలు కూడా రావడంతో మేమూ బయలు దేరాము.

మబ్బులు కమ్మి వాన మొదలైంది. గుర్రాలు కొండనంటుకుని నడవడంతో – సవారీ చేస్తున్న వాళ్ళ తలకు కోసుగా ఉన్న రాతి అంచులు తగలకుండా జాగ్రత్తపడి ప్రయాణించవలసి వచ్చింది. ముందుగా సాగుతున్న వెంకట్రావుని పదే పదే హెచ్చరిస్తూ వెనుకనే వెళ్ళాను. ఎలాగైతేనేం పదకొండు కొట్టడానికింకా పావుగంట ఉందనగా కేదారనాథ్ చేరుకున్నాము. రికాబులోనే ఉండిపోయి తిమ్మిరెక్కినట్టున్న పాదాలనూ, మోకాళ్ళనూ చేత్తో నిమురుకుని తేనీటి దుకాణవు బెంచీల మీద ఒక్క క్షణం కూలపడ్డాము. దైవ దర్శనం తొందరగా చేసుకుని రెండు గంటల వేళ అదే దుకాణం దగ్గరకు వచ్చేస్తే తిరుగు ప్రయాణం సుఖంగా సాగుతుందనీ, చీకటి పడిపోతే కష్టం అనీ మా గుర్రాలు నడిపించిన వాళ్ళు హెచ్చరించడంతో నేనూ వెంకట్రావూ ఇంకో ఫర్లాంగు దూరం నడిచి వెళ్ళి కేదారనాధుని మందిర ద్వారం దగ్గర క్యూలో చేరి బ్రతుకు జీవుడా అనుకున్నాం. గర్భగుడిలో రద్దీ పెరిగింది. లోనికి అడుగు పెట్టిన తర్వాత నేనూ వెంకట్రావు ఎవరికి వారిమై పోయాం. కలసి ఉండడం సాధ్యం కాలేదు.

శివలింగాన్ని వెంకట్రావు తన చేతులతో తనివి తీరా తాకుతూ కనిపించాడు. నా వెనుకనున్న వాళ్ళ తోపులాట వల్ల నా పాదాలు నేలను ఆనకుండానే– వెల్లువలో చీవురు వుడకలా నేను బయట పడ్డాను. వెంకట్రావు రాక కోసం మందిర ప్రాంగణంలో మెట్ల మీద కూర్చుని ఎదురు చూస్తున్న సమయంలో నాకంట పడ్డ దృశ్యం నాకొక అపూర్వ సందర్శనంగా ఆశ్చర్యపరచింది.

పసి పాపను తల్లిదండ్రులు పొదివి పట్టుకున్నట్లు అంత రద్దీలోనూ ఆ ముసలామెను ఎత్తుకుని తీసుకెళ్ళి కేదారనాధుని దర్శనం చేయించి తెచ్చాడు–ఆ గూర్ఖా కుర్రాడు. నెమ్మదిగా నేల మీద ఆమెను కూర్చోబెట్టి ఫ్లాస్కుని అందుకోబోతూవుంటే వద్దని వారించి ఆ చిన్నవాడి రెండు పాదాలనూ చేతులతో స్పృశించి ఆ ముసలి ప్రాణం పారవశ్యంతో కళ్ళకు అద్దుకుంది.

నానోట మాట లేదు. నా కన్ను మూత పడలేదు. మానవ సంబంధాల్లో ఇంతటి అనూహ్యమైన తియ్యందనం సాధ్యమా ? ఎల్ల లెరుగని వెల్లువను చూసినట్లుంది. ఆ దృశ్యం. ఆమె కళ్ళు జ్యోతుల్లా వెలిగిపోతున్నాయి. అది ఆనంద పారవశ్యమో–కృతజ్ఞతా భావమో–నాకు అర్థం కాలేదు. అసంకల్పితమైన ఆమె చర్యకు ఆ కుర్రాడు ఇదివరకెన్నడూ అలవాటు పడి ఉండకపోవచ్చు.

అయోమయంగా చూస్తున్న ఆ యువకుడి రెండు కళ్ళల్లో నీళ్ళు. అవి ఆనంద బాష్పాలే అని అనిమేషంగా అటు వేపే చూస్తున్న నాకు చెమ్మగిల్లిన నా రెండు కళ్ళూ చెప్పాయి.

"ఆ యువకుడి
కళ్ళల్లోకి
కన్నీరెందుకు
వచ్చింది"

नेशनल श्रमिक प्रबन्ध मण्डल

NATIONAL COUNCIL FOR LABOUR MANAGEMENT

NOTIFICATION No: 011/97

Offers the following Diploma Courses by Correspondence

| | |
|---|---|
| BUSINESS MANAGEMENT | (1 Year) |
| FINANCIAL MANAGEMENT | (1 Year) |
| MARKETING MANAGEMENT | (1 Year) |
| HUMAN RESOURCES DEVELOPMENT | (1 Year) |
| ADVERTISING & PUBLIC RELATIONS | (1 Year) |
| TOTAL QUALITY MANAGEMENT & ISO 9000 | (1 Year) |
| PORTFOLIO ANALYSIS & INVESTMENT MGMT. | (1 Year) |
| BUSINESS ADMINISTRATION | (6 Months) |
| SALES & MARKETING | (6 Months) |
| INDUSTRIAL RELATIONS & PERSONNEL MGMT. | (6 Months) |
| QUALITY ASSURANCE & ISO 9000 | (6 Months) |
| PRODUCTION MANAGEMENT | (6 Months) |
| INDUSTRIAL SAFETY | (6 Months) |
| ENVIRONMENTAL MANAGEMENT | (6 Months) |
| OFFICE ADMINISTRATION | (6 Months) |
| LABOUR LAWS | (6 Months) |
| QUALITY CONTROL & ISO 9000 | (6 Months) |

No formal qualifications is required. Course Fee Rs. 1,200/- (1 Year) & Rs. 600/- (6 Months). Examination Centre at all major cities. For registration form and prospectus kindly send Rs. 6/- postal stamp to

NATIONAL COUNCIL FOR LABOUR MANAGEMENT

23/13, Rameswaram Road, Narayana Apartments, Second Floor, T.Nagar, Madras-600 017.

Phone: 044-4851854. Fax: 044-4933259